# పకోడీ!



‘‘ ఆ పకోడీలంత రుచిగా వుండటానికేమి కలుపుతాడో ప్రకాష్! దీపాల వేళ బిజినెస్ మొదలెడుతాడు. తొమ్మిది దాకా బిజీగా వుండి కష్టమర్సుని మెప్పిస్తూనే వుంటాడు ప్రకాష్. సమోసాలు, బూందీ, బజ్జీలు గూడా అయిపోతాయి. మొదట్లో బక్కగా చెరిగిన తలతో కనబడిన ప్రకాష్ అయిదేళ్లలో మారాడు. బండీ మీద వ్యాపారమంటే నిలబడే వుండాలి. కొద్ది లాభం కళ్ల చూస్తాడని అభిప్రాయపడ్డాను! మంచి దుస్తులూ సంతోషంగా కనబడుతున్నాడు ప్రకాష్’’ అన్నాడు వినోద్, తన మిత్రుడు ఈశ్వర్‌తో. అతను పత్రికా విలేఖరిగా ఒక కొత్తగా మొదలైన పత్రికా ఆఫీసులో చేరాడు. చందాదారులను అందించాడు. పత్రిక్కి, వీధుల వెంట తిరిగి చేతనైనన్ని పత్రికలమ్మి పెట్టేందుకు తన చిన్న తమ్ముడు పదేళ్లవాడు మాటకారి చలాకీతనం గల రాజుని పెట్టాడు.

మిత్రుడు ఈశ్వర్ సైకిల్ రిపేర్ షాపు నడుపుతున్నాడు. మెయిన్‌రోడ్డు పక్కన ఒక యింటి ప్రహరీ కొంత పడగొట్టి పెట్టిన గదిలో పెట్టాడు వర్క్‌షాప్. క్రమంగా స్కూటర్లు, మోటార్ సైకిల్, ఆటోలు, కార్లు చిన్న చిన్న రిపేర్లూ చేస్తున్నాడని చూసిన మిత్రుడు వెల్డింగ్ నేర్చినవాడు వచ్చి తానూ చేస్తానంటే,

‘‘సిలిండర్‌కి డబ్బేది సంతోష్? సాయానికి మరోడు కావాలి’’ అన్నాడు యీశ్వర్.

‘‘మా తాత సాయపడతాడు యీశ్వర్! పని చూపు మనమడా అని అడుగుతూ వుంటాడు యీశ్వర్! దృఢంగా వుంటాడు తాత. చూపు వినికిడి బాగున్నాయి. అరవైయేళ్లే. స్వయంకృషికి బాంకీవారు అప్పు యిస్తారు. సిలిండర్ కొందాము. అప్పు తీర్చేద్దాం. మా తాతకి పాక వున్నది. కొద్ది స్థలం. దాన్ని తనఖా పెట్టి తెస్తాడు’’ అని ప్రోత్సహించాడు.

బిజినెస్ బాగానే రన్నవుతుంటే, టైమ్ సేవ్ చేయాలనీ, అప్పు తీర్చేయాలనీ యీశ్వర్ పకోడీల ప్రకాష్‌తో చెలిమి చేసి పొట్లాలు కట్టించుకొచ్చి వర్క్‌షాప్‌లో

అందరికీ పెట్టి తానూ తింటూ రాత్రి పదింటివరకూ షాప్ రన్ చేస్తాడు.

''వ్యాపార రహస్యాలూ, మనుషుల సైకాలజీ తెలుసుకునే వ్యాపారం చేస్తున్నాడు ప్రకాష్. యెవరూ లేనప్పుడు అంత రుచిగా యెలా చేస్తావని అడిగితే నవ్వాడు ప్రకాష్. వ్యాపార రహస్యాలు చెప్పరాదు అన్నాడు. నేర్పుగా లాగాను రహస్యాలు. బూందీ పిండిలోనేమో సొనకలిపి ఆయిల్ కొంచెం, సోడాపొడి కలిపి బాగా గిలకొడతాడుట. కొద్దిగా మైదా కలిపితే బిగువు వస్తుంది. చల్లారాక వుప్పు, కారం, వేయించిన కరివేపాకు, జీడిపలుకులు, చిన్న వుల్లి గర్భాలు రెండు పొట్టుతో వేయించి కలిపితే సువాసనా ఆకర్షణా వస్తాయిట. సమోసాలలో మరీ ఘాటుగా కాకుండా నూరిన వెల్లుల్లి మాడకుండా వేయించి అదీ మసాలా, కూరలో కలిపి సమోసాలు మైదాతోనే తయారౌతై. పకోడీలలోనూ నీరాటే కలపకుండా యింగువ పాలు చాలా కొద్దిగా, నూనె, సన్నగా తరిగిన నీరుల్లి అల్లం నూరి, బెంగుళూర్ మిరప గింజలు తీసేసి సన్నని ముక్కలు కలుపుతాడు. కొత్తిమేర తరిగి, వుముందు వేడివేడిగా పకోడీలైపోతాయి. పొట్లాలూ కట్టించుకుంటారు'' అని చెప్తుంటే వింటున్న వినోద్ ''మళ్ళా వస్తానంటూ'' వెళ్లిపోయాడు.

2

విలేఖరి వినోద్, వర్క్ షాప్ ముందు కొత్త స్కూటరాపి స్టాండ్‌వేసి నిలబెట్టాడు.

''అలా కూచో కుర్చీ మీద వినోద్. స్కూటర్ కొనుక్కున్నావా? మంచి జాబ్ అందిందా? పెళ్లాడావా? కట్నం కింద స్కూటర్ కొనిచ్చారా అత్తారు?'' కొత్త చక్రం బిగిస్తున్నాడు యీశ్వర్. కుర్రాడు కొట్టు శుభ్రం చేసి సర్దిపెడుతున్నాడు.

వినోద్ ప్లాస్టిక్ కుర్చీలో కూచున్నాడు. ''బిజినెస్ బావున్నట్టున్నదే యీశ్వర్! స్కూటర్ ఫ్రెండుదిలే. పెళ్లికి వెళ్లొస్తా వాడుకోమని యిచ్చి వెళ్లాడు.

పెళ్లీలేదు పెటాకులూ లేదు. ఇంటి పట్టునుండేదే తక్కువ. తమ్ముడికిస్తామంటున్నారు. వాడికి పందొమ్మిది. డ్రైవింగ్ నేర్చాడు. పనిలో కుదిరాడు. ఈ స్కూటరేమో ట్రబుల్ ఇస్తోంది. దాని ట్రబుల్ తెలియదు. చూడు. పాడు చేశానంటాడేమో''.

వినోద్ తన చేతిసంచీ లోంచి పకోడీల పొట్లాలు. వేడివి తీసి సంచీలో వుంచి అందించాడు. ఐస్ వాటర్ బాటిల్ కింద వుంచాడు. లైట్లు వెలిగినై. ఈశ్వర్ కళ్లూ వెలిగినై. చేతులు కడుక్కోటానికి లేచాడు.

''ప్రకాష్‌ను దర్శించే వచ్చావూ? పకోడీలే చెపుతున్నాయి''. చేతులు తుడుచుకుని బల్లమీద కూచుని పొట్లం విప్పాడు యీశ్వర్. వేగిన కొత్తిమేర అల్లం నీరుల్లి వాసనకి నోట్లో నీరూరింది. తినసాగాడు.

''నువ్వు ప్రకాష్ బండివేపు వెళ్లటం లేదేమో? పనీ, సంపాదనలో తల మునకలైనావేమో? ప్రకాష్ యిప్పుడు ఓ కొట్టుముందు కొద్ది ఖాళీస్థలంలో బండీ కాంటీన్ నడుపుతున్నాడు. కాంటీన్ ఆకర్షిస్తుంది. వంటకాలంత కంటేనూ. బోండాలూ, మిరపబజ్జీలు, ఎగ్‌బోండా, దోసెగూడా అందిస్తున్నాడు. అసిస్టెంటున్నాడు. గాస్ స్టౌ, పెనం, బాణలి, మంచి నీళ్ల కూజా, గాజు గ్లాసులు. పొట్లాలూ కట్టి యిస్తాడు. నిండుగా కలకలలాడుతూ కస్టమర్స్. ఆరు కుర్చీలు మధ్య బల్ల''.

ఈశ్వర్ మంచినీళ్లు తాగి స్కూటర్ వేపు నడిచాడు.

3

యస్పై శబరి క్వార్టర్సికి వెళ్లి బెల్‌నొక్కాడు. రాత్రి యెనిమిది గంటలు. ఇంకా చలి పూర్తిగా తగ్గలేదు. జనవరి చివరికి వచ్చింది.

గణిత శాస్త్రంలో పేరుబడిన శబరి కొద్దిగా తలుపుతీస్తే గొలుసు అడ్డమున్నది. గుండ్రని రంధ్రానికి గల అద్దంలోంచి చూసింది. నవ్వుతూ గొలుసు తీసేసింది శబరి.

''రండి. ఊరకరారే రక్షణశాఖవారు? నేనే నా ముఖ్య నేరస్తురాలిని? నిర్దోషినైనాలా లేక, సోది ద్వారా దోషిని పేర్కొనాలా'' హాస్యమాడుతూ లోనికి దారి తీసింది.

అది డ్రాయింగ్ రూమ్. లైట్లు వెలుగుతున్నాయి. అది దొంతరల హర్మ్యం. నూతన, అధునాతన కట్టడం. మోడరన్ ఫర్నిచర్. సోఫా, రెండుకుర్చీలు, మధ్య గుండ్రని బల్ల. దాని మీద బిగింపబడిన అద్దం. ప్లాస్టిక్ పూలుగల పూలవాజ్ ప్లాస్టిక్‌ది గోడలకు అలంకారాలు. పెయింటింగ్స్, ఒక పక్కగా షెల్ఫ్. దానిలో పుస్తకాలు. మరోవేపు స్టాండ్‌మీద అమర్చిన దూరదర్శిని. మరోవేపు బల్లమీద ఫాక్స్ మెషీన్ రుమాలుతో కప్పబడి వున్నది. పక్కన అందమైన గదిలో కంప్యూటర్ ఎక్విప్‌మెంట్. ఫోన్.

టోపీ ఓ చేతిలో దండం మరో చేతిలో పట్టుకుని ఫుల్ సూటులో వున్న యస్పై వచ్చి, కుషన్ కుర్చీలో ఆసీనుడైనాడు. అన్నివైపులా కలియచూశాడు. అందగాడే. నల్లని చిక్కని క్రాపు. కాని యేదో వరీ వల్ల సంతోషంగా లేడు. మంచి రంగు బార్‌లైట్ వెలుగులో యినుమడించింది.

''అప్పాయింట్‌మెంటు పెట్టుకోకండా వచ్చేశాను మేడమ్ సారీ'' అని సామాన్యునిలాగా అన్నాడు.

శబరి కూచుని నవ్వి అన్నది. ''ఫార్మాలిటీస అనవసరం స్సార్. ఏమి చేయగలను? డిస్టర్బ్ కాకముందే పనికానిద్దాం''.

''థాంక్స్ మేడమ్. హత్యలోని మిస్టరీ విడదీయాలని చూస్తున్నాం. టైం పరుగెడుతున్నది. సమస్యలెక్కువైనై. మీరు అర్జంట్ కేసెస్ సాల్వుచేయగలరనీ, అంజనం వేసి చూసి చెప్తారనీ కొంతైనా మిస్టరీ విడిబడుతుందనీ వచ్చాను. యిప్పటికే నాలుగు కేసులలో పనిచేస్తున్నాం. ఇది తాజా కేసు''.

''మీకు చాలా సౌకర్యాలున్నాయి. సిబ్బంది వున్నది. మోడరన్ ఎక్విప్‌మెంట్స్, జాగిలాలు ఉన్నయ్యి. అంజనం, చేతబడీ అనే మూఢ నమ్మకంలో

కొచ్చారేం? ప్రిమిటివ్ పద్ధతి మెచ్చుతారా? హతుడు మీ బంధువా?'' అన్నది సింపతీ చూపుతూ.

''సారీ మేడమ్. బంధువుకాదు. పకోడీల ప్రకాష్. పేరు మీ చెవినబడే వుండాలి. వాడినెవరో హత్య చేశారు. మా డిపార్ట్‌మెంటులో చాలా మందికి పరిచితుడే ప్రకాష్. వాడి భార్య ఫోన్ చేసింది. యిది మూడవరోజు కేసు నమోదై. ఖచ్చితంగా పదిన్నర కింటికి వచ్చి ముందు డబ్బు అందించేసి తరవాత మరో విషయం చూస్తాడట. రాలేదుట. వెయిట్ చేసీ చేసీ, భయపడి, తెల్లారుతూనే ఫోన్ చేసింది భార్య. ప్రకాష్ మంచి కాంటీన్ నడుపుతున్నాడు. ఈ మధ్యే మా స్టేషన్కి దగ్గర్లో, ఒక గది అద్దెకి తీసుకుని రెస్టారెంట్ నడపటం మొదలెట్టాడు. ప్రాస్పరౌతున్నట్టే వింటున్నాము. భార్యా సూర్యావతి వచ్చి పనివారిని అడిగితే కాంటీన్ తొమ్మిదింటికల్లా మూసేస్తాము. తరవాత రెస్టారెంట్ చూసుకోటానికి వెళ్తాడు. పొద్దున తొమ్మిదింటికి టీ కాఫీ యిడ్లీ వుప్మా దోసె సర్వ్ చేస్తూ పని మొదలెడతాము. పదకొండువరకే పని. మూసేస్తాము. సాయంత్రం ఆరింటికి సర్వింగ్ మొదలౌతుంది. అలా చేసుకుంటూ చూసుకుంటూనే వున్నాడు. కాంటీన్నించి వెళ్లాక యింక మాకేమీ తెలియదు అన్నారట సూర్యావతితో. ప్రకాష్ వయస్సు ముప్పై. దయా మర్యాదాగలవాడే. పెద్దల సాయంతో చెల్లెళ్లిద్దరికీ పెళ్లిళ్లు చేసేశాడీ మధ్యే. కొడుకు టెన్త్ క్లాస్ పాస్‌కాగానే పోలీస్ సెలెక్షన్‌కి వెళ్తానన్నాడుట. భార్య పనిమనిషిగా యేనాడో మానేసింది. ''పిల్లల పెళ్లిళ్లయాయి యింకెందుకు'' అన్నదిట బంధువులతో'', మొహం కర్చిఫ్‌తో అద్దుకున్నాడు. '' ఇంతవరకే అనుమానితులనూ అరెస్ట్ చేయలేదూ?''.

''పర్కర్స్ ద్వారానే కొంత బైటికిలాగి, యిద్దరితో తగాదా పడుతూ వుండేవాడని తెలిసికొని పట్టాము. ఇంటరాగేషన్ జరిపాము. ''చంపిస్తా'' అన్నాడు ఒకడు. ''నా చెల్లిజోలికి రాకు. చంపుతా'' అని అనవసరంగా కలియబడితే అక్కడున్నవాళ్లు కలగజేసుకుని విడదీశారుట. ''దాన్నే పట్టుకోలేక పోతున్నావేం? డబ్బుతో బాగా అవసరముంది గదూ? భయపెట్టి గుంజుతున్నావు.

యేవో చేసి తెచ్చిచ్చి వెళ్తుంది. అమ్మి పెట్టమంటే ఆ పని చూసి పెడుతున్నాను. అన్నాడట రెండోవాడితో. మొదటివాడితోనేమో'' అది నీ భార్యగాదు. నా సాయమడిగింది. చేశాను. తానూ సాయపడతానని రుజువు చేస్తున్నది. అదేనా నీ బాధ?'' అన్నాడట.

''ఘర్షణ పడ్డాము గానీ చంపేంత పగలేదు'' అన్నారు. భార్యనే అడిగాము. ''యేమో బాబూ యింటికెవర్నీ తేలేదింతవరకు. యే అమ్మాయి పేరూ నా దగ్గరెత్తలేదు'' అని శోకాలు పెట్టింది సూర్యావతి. వెతికిస్తూనే వున్నాము.యేమీ జాడ అందలేదు. కర్పూరం లాగా హరించుకుపోయాడేమో''.

శబరి లేచివెళ్లి డ్రింకు గ్లాసులో పోసి తెచ్చి యెదురుగా వుంచింది. ''తీసుకోండి'' అన్నది.

''థాంక్యూ మేడమ్. వర్కర్సునే అడిగితే, చనువున్నా వాళ్ల ప్రకాష్‌నే అడిగారుట'' వాళ్లకు అసూయ. చెల్లెళ్లు తమను కన్సల్టు చేయకుండా పరాయి వాడి సాయంతో సంపాయించుకుంటున్నారు. చేతుల్లో డబ్బాడుతున్నది. మంచిబట్ట కట్టుకుంటున్నారని మంట'' అన్నాడట ప్రకాష్. డ్రింకుతో సేదదీరి మొహాన వరీ పోయింది యస్సైకి.

శబరి వాచీ చూసుకుని అడిగింది నవ్వుతూ ''యే పద్ధతి కావాలీ? అంజనం పద్ధతా?'' అన్నది.

''అవును మేడమ్. ఎమర్జన్సీ కేసిది. అంజనం పద్ధతి తక్కువటైమ్ పడుతుందని విన్నాను. మాకు పని యెక్కువగా వున్నది.కనీసం డెడ్‌బాడీ అన్నా అందాలి. పోస్ట్‌మార్టమ్ చేయిస్తే చాలా వరకు తేల్చేయచ్చు'' అన్నాడు గ్లాసుంచుతూ.

'' ఓకే '' అని లేచింది.

వరల్డ్‌వైడ్ వెబ్ ముందు కూచుని ప్రయత్నించింది.

''అంజనం పెట్టుకుంటారా?''

''నాకు రాదు మేడమ్''

తానే అప్లై చేసింది. ''స్క్రీన్‌వంక చూడండి''. చూస్తూనే వున్నాడు ఆఫీసర్. కళ్లప్పగించాడు. నోరు వెళ్ళబెట్టాడు. కాలింగ్‌బెల్ మోగింది. శబరి మెషీన్ని ఆఫ్ చేసి లేచింది. యెవరో చూడటానికి వెళ్లింది. మొహమంతా కర్చీఫ్‌తో అద్దుకుంటూ బరువెక్కిన గుండెతో లేచాడాఫీసర్. లోపలికొచ్చినవారు నిలబడిన ఆఫీసర్ని చూశారు.

''కూచోండి సార్! మేము యిప్పుడే మీతో వచ్చేస్తాము. కింద పోలీస్ జీప్ లేదే? మేము వాహనంలోనే వచ్చాం. యెంతా పదినిమిషాల పని. మా అబ్బాయిలు పరీక్షలకు హాజరు కావాలి. ఆదుర్దాగా వున్నారు. స్థిరత లేదు. యేమౌతుందోనని తెలుసుకోవాలని వచ్చాము. ఒకడికి థీరమ్స్ గుర్తుండటం లేదు. ఆలస్యంగా గుర్తు వస్తే టైం చాలదు. లెక్కలు మెయిన్. పెళ్లి సంబంధాలొస్తున్నాయి. వీరబ్బాయి. అన్నీ నచ్చాయి. వారెలాటివారో తెలియాలంతే. మీరొచ్చినప్పుడు లిఫ్ట్ పనిచేస్తున్నదేమో సార్. మేము మెట్లన్నీ అధిరోహించాల్సి వచ్చింది'' నవ్వుతూ అన్నారు. శబరిని చూస్తూ ''స్వంత భాగమేనా మేడమ్? కొనుక్కున్నారని విన్నాము మేడమ్'' అని అడిగారు.

శబరి నిలబడే నవ్వు మొహంతో జవాబిచ్చింది. ''లేదండి అద్దె భాగమే. మిగలనీయరు బంధువులు. నా ఖర్చులు పోను మిగిలినవి లాక్కుంటారు. యేవో యిబ్బందులు చెప్తారు. లేదనలేక పోతున్నాను''.

వెబ్ వంక చూశారు. శబరి కాలిక్యులేటర్ తెచ్చి కూచున్నది. నోట్‌బుక్ పెన్ అందుకున్నది. అడిగారు. సంఖ్యాశాస్త్రం, టైం, అన్నీ గబగబా లెక్కించి చెప్పింది.

పని అవుతూనే మంచి ఫలితాలొచ్చాయని సంతోషించి, లేచి ఆఫీసర్ని తోడ్కొని వెళ్లారు. ఫీజున్న కవర్ బల్లమీదున్నది.

గదిలో అడుగుపెడుతూనే టోపీ తీసి కుడిచేత్తో పట్టుకుని యడమచేతికింద దండం వుంచి నిలబడి పోయాడాఫీసర్. వెంటవచ్చిన రక్షణ శాఖవారూ, ఆఫీసరూ నింపాదిగా పరిశీలన జరిపారు. మృతురాలు తానెందుకు వురిబెట్టుకున్నదీ వ్రాసిన వుత్తరము బల్లమీదుంచి బరువుంచినదీ తీసి చదివారు. కొద్ది సేపట్లోనే అది ఆత్మహత్యకాదని తేల్చారు. సూసైడేతే పాదాలు కింద ఆని వుండవు. కాళ్లూ చేతులూ కట్టేసి వుండవు. తాడు పొడుగెక్కువై ఒకవేపుకి బీరువాకి ఆని వుండదు. మెడవద్ద రక్తముండదు. దుస్తులు చెదరలేదు.

''లేట్‌గా వచ్చాము. శవపంచాయితీ జరగాలి. తీసికెళ్దాము అన్నీ తీసేయండి. దుప్పటిపరిచి దాని మీదుంచండి. ఫొటోలు తీయటమైంది. బేస్‌మెంటులో వున్న ఫొటోగ్రాఫర్ పోలీస్ వాహనం చూచి కెమెరాతో సహా తానే వచ్చాడు తెలివిగా''.

వన్ బెడ్‌రూమ్ ఫ్లాట్ సోదా చేయటమూ అయింది. క్లర్క్ నోట్సు వ్రాసేశాడు. వరండాలో కొచ్చారు. అక్కడున్న వారిని ప్రశ్నించాడాఫీసర్. అంతగా లాభించలేదు.

'' ఒక్కత్తే వుంటున్నది. పేరు కిషోరీ. అడపాదడపా యెవరైనా వచ్చేవారు సార్. బిజినెస్ రన్ చేస్తున్నానన్నది. అదేం బిజినెస్సో అడిగేంత చనవులేదు నాకామె వద్ద'' అన్నదో యిల్లాలు.

''దొంగ బంగారు వస్తువులు సగం ధరకి కొని రెట్టింపు ధర కమ్మగలుగుతున్నదని కూపీ లాగాను సార్. అందులో కొంత కిరాణాషాపు మీద పెట్టుబడి పెట్టేది. అది కవర్. డబ్బు యిబ్బందే లేదామెకి. చేతులో బాగానే తిరిగేది డబ్బు. అప్పుడిగితే లేదనక యిచ్చేది. తీర్చేసేవాడిని సంతోషించి డ్రింక్ యిచ్చేది. చిత్ర సీమలోను పనిచేస్తుంది సార్. చిన్న పాత్ర యేదో తెచ్చుకుంటుంది. త్వరగానే ముగుస్తుందా పని. లీడింగ్ లేడీ వేయాలనే కోరికవున్నట్టు కనబడలేదు కిషోరీకి'' యెన్నో ముఖ్య విషయాలందించినట్టు చూశాడు. యేమీ తేలలేదని లిఫ్టువేపు నడిచాడాఫీసర్.

5

కోర్టులో బోనులో నిలబడి వున్నదోషి, తాను దోషినికాదన్నట్టే నిలబడి చూస్తున్నాడు.

కోర్టు కిటకిటలాడుతున్నది. బయటగూడా నిలబడి కనబడుతుందేమోనన్నట్లు వేచి వున్నారు జనం. ఈ జనాన్ని చూసి దారినపోయే వారూ కుతూహలం వల్ల వస్తున్నారు. విచారణ తతంగం మొదటి ఫార్మాలిటీస్ ముగిశాయి.

''నీ నేరం ధృవపడింది. రెండు హత్యలూ నీవే చేశావని సాక్ష్యమందింది. మతిస్థిమితం లేదనీ ఆరోగ్యమూ బాగా లేదనీ నీ న్యాయవాది వాదించారు. ముందే పథకం వేసి హత్యలు చేయలేదనీ, పగ అసలే లేదనీ, తాగుడు వ్యసనానికిలోనై, యెక్కడెక్కడి డబ్బూ చాలక, డబ్బు అందటం లేదని చికాకుపడుతూ ఉద్రేకంలో చేశావనీ, యేమి జరిగింది యేమి చేశావో తెలిసివచ్చాక పశ్చాత్తాపపడ్డావనీ తక్కువ శిక్షపడేట్టు చూడమని, నీ న్యాయవాది అభ్యర్థన. నీవేమని చెప్పుకుంటావు? ప్రకాశరావనే పకోడీల వ్యాపారిని పేరు తెచ్చుకున్నవానిని, కాంటీనూ, రెస్టారెంటూ గూడా నడుపుతున్న వానిని లూర్ చేసి పిలిపించి, అతనభిమానించే స్త్రీ గొంతుపెట్టి ఆపదలో వున్నా రమ్మని పిలిపించి, కిరాయి హంతకులచే చంపించాలని పథకం వేశావు కాని వారు, ''చంపము. పట్టు బడతాము. యెత్తుకపోయి దాచి రాన్సమ్ అడుగుదామని సూచిస్తే, వారితోనూ ఘర్షణపడి, ''అసలే యివ్వను. మీరెల్లి యిదంతా పోలీసాఫీసర్‌తో చెపితే మీకే ప్రమాదం. మనుషులు లేరనుకుంటున్నారేమో? బంగారం, డబ్బూ చూపగానే చెప్పినపనిచేసి పెట్టేవారున్నారు. పాండిక్కడినించి'' అన్నావుట ఇలాటి వారికి భోజన సదుపాయం చేసే పూటకూళ్లమ్మ చెప్పింది. ఆమెకూ నగ చూపి, '' ఇది కావాలంటే గప్ చిప్. రేపు ఖతమ్. యెల్లుండినించీ పకోడీలందవు. నా తడాఖా తెలియక కలియబడ్డాడు పకోడీల ప్రకాష్. మనిషి ఆరడుగుల వస్తాదే కావచ్చు. మనిషిని మాయం చేసే మనిషుంటాడని

తెలియదేమో''. అలా పేలుతూ తూలుతూ వెళ్లి కసితో రాత్రిపూట తెల్ల చాక్‌పీస్‌తో గోడమీద వ్రాశావు. హతురాలి గదిలో దొరికిన వుత్తరం గూడా నువే వ్రాశావని దస్తూరీ, అందరి అక్షరాలూ గుర్తుపట్టే నిపుణులు ఋజువు చేశారు. నీవు చెప్పుకునే దానిమీద నీ శిక్ష ఆధారపడుతుంది''.

బోనులోని దోషి, న్యాయాధిపతి వంక చూశాడు. కోర్టంతా కలియచూశాడు.

''అలా చేయద్దనే పస్తాయించాను యువరానర్. కాని నన్ను బాగా రెచ్చగొట్టారు. కిషోరీ వలస వచ్చినమ్మాయి. అప్పుడు నేను మంచిపని అందక రోజూ కూలీకి వెళ్తూ వుండేవాడిని. చినిగి మాసిన గుడ్డలు, అర్ధాకలితో పనీ, నిలువ నీడలేక, యెవర్ని నమ్మాలో యెవర్ని నమ్మగూడదో నిర్ధారించుకోలేక అవస్థపడుతున్న కిషోరీని చూసి, నమ్మబలికి చేరదీశాను యువరానర్. కిశోరీ అదృష్టమో, దాన్ని చేరదీసిన వేళావిశేషమో మంచి అవకాశాలందాయి. మంచి రోజులు వచ్చాయి. కూలీలను సప్లై చేయటం, కూలీ చూపటం అనే పన్లు చేస్తూ చిన్న కంట్రాక్టరునైనాను. మందు అమ్మే అవకాశం అందటంతో డబ్బు యిబ్బంది వదిలిపోయింది. యెక్కడెక్కడివ్వాలో యెలా యివ్వాలో వారే చెప్తారు. వివరాలెందుకు యువరానర్. అందరికీ తెలిసినదే యిది. సినిమాలు, కథలు, పత్రికలు, నవలలు అన్నీ ఘోషిస్తూనే వున్నాయి. నేర్పూ వచ్చింది. నకిలీ నగల వ్యాపారం పెట్టి దొంగబంగారం కొని అమ్మగల నేర్పూ వచ్చేసింది. కాని యువరానర్ బాటిల్ అలవాటై ఘర్షణ పడటం, భిన్నాభిప్రాయాలూ వచ్చి గీతపాడైంది. చెరగసాగింది. మరో వ్యథ. కిషోరీ నన్ను లెక్కచేయటం మానేసింది. వ్యవహారాలన్నీ స్వంతంగా చూసుకుంటూ సంపాదనలో దిట్ట అయింది. వేరే వున్నది. బుద్ధి చెపుదామని దారి కాచీ, పొంచివుండీ పట్టాను కిశోరీని. చావగొడుతుంటే ప్రకాషరావు వూడిపడి దాన్ని వదిలించి నాకు బుద్ధి చెప్పి మందలించాడు దాని స్థావరం మార్చాడు. వాడికి డబ్బూ పదార్థాలు అందిస్తున్నదనీ మెల్లిగా నేర్పుగా మందు అమ్మే వ్యాపారమూ నేర్పిందని

విడదీద్దామని ''వాడికి భార్యాబిడ్డలూ కాక, మరోచోట మరో లేడీ వున్నది'' అని చెప్పాను కిషోరికి. అసలు వాడిలో యేంచూసి యింతమంది వాడివెంటబడుతున్నారోననిపించే యువరానర్. కిషోరీ'' నీకు ఈర్ష్య అసూయ యెక్కువ'' అన్నదిగానీ నన్ను లెక్కచేయలేదు. ''కిశోరీ! డబ్బు సాయంచేసేవారిని వాడికి పరిచయం చేయకు. చెడితే చంపిస్తారు సుమా'' అని గూడా చెప్పాను యువరానర్. ప్రకాశరావుని నడమంత్రపు సిరి పట్టుకున్నది. వాడందగానే ''చంపిస్తా'' అన్నా నవ్వుతూనే ''పట్టుబడతావు'' అన్నాడు భయంలేకుండా. ''పర్ఫెక్ట్ మర్డర్ లేదు. టెక్నాలజీ ముందుకేపరుగెత్తుతున్నది. డియన్ఎ విన్నావా? నీవు పేలేవన్నీ రికార్డవుతాయి. రహస్య కెమెరాలుంటాయి'' అని నవ్వాడేగాని వెరవనే లేదు యువరానర్. కిశోరీ వంటి మీద మోడరన్ జ్యూయల్స్ కంటబడగానే నా మనస్సు వశం తప్పెవి.

తాగి కిందపడి పేల్తుంటే రాత్రి పదిగంటలవేళ కూడా వున్నవారు, వారు సివిలియన్ దుస్తుల్లో వున్న క్రైం బ్రాంచ్‌వారేమో యువరానర్, ''గోడమీద రాయరా! ఇక్కడెవరూ లేరు చీకటి. దీప స్తంభం దూరాన వున్నది. ఆ గుడ్డి వెల్తురులో నిన్ను గుర్తుపట్టలేరు'' అని బాగా ప్రోత్సహించి లేవదీసి గోడవేపు నడిపించారు యువరానర్. జేబులో చాక్‌పీస్ తీసి, చేతిలో నగల మూట పట్టుకోలేక తూలుతూ, ''యిది పట్టుకో'' అని యివ్వబోతే ''అవి నకిలీ నగలు. రెండో చేత్తో పట్టుకో. మేము నిన్ను పట్టుకోవాలి తూలుతున్నావు'' అన్నారు యువరానర్. అదుగో అపుడే యీర్ష్యాసూయలకు లొంగిన నేను పట్టుబడ్డాను. ఫ్లాష్ బల్బ్ వెలిగింది'' అది తాగిన నిషాలో వ్రాశానని చెప్పుకున్నాను యువరానర్. కాని వ్యర్థమైంది. ప్రకాశరావుని మరొక అమ్మాయి అన్న బెదిరిస్తే ''నీ చెల్లినే కంట్రోల్‌చేయి. నేను రమ్మన లేదు. టిన్‌ఫుడ్ రసగుల్లాలు, నిలవవుండే అరిశలు చేసి తెచ్చిస్తున్నది. అమ్మి పెట్టమన్నది'' అని పంపేశాడట ప్రకాశరావు. వాడూ అరెస్టయినాడు. కాని యువరానర్ వాడికి యీర్ష్యాసూయలూ, తాగుడు వ్యసనం లేవు. ప్రకాశరావే నవ్వుతూ అన్నాడు యువరానర్. ''వాటి వల్ల హాని

జరుగుతుంది. జబ్బు పడతావు. నయం చేసుకో. పట్టిస్తాయి అవి''.

''నన్నెవరూ పట్టుకోలేరు. రంగులు మారుస్తా. వేషం మారుస్తా'' అన్నాను యువరానర్.

న్యాయాధిపతికి విచారం వేసింది. ''మంచిచెప్పిన వాడినీ నీకన్న పదిహేనేళ్లు చిన్నవాడినీ, హాని తలపెట్టని వాడినీ గొంతులో కత్తి దిగేసి, పడిపోగానే, నదిలోకి తోసేయటానికి చేతులెలా వచ్చాయి? మనసెలా ఒప్పింది? మానవత అడ్డు పడలేదూ?''

''వింతేమున్నది యువరానర్! వెనకటి రోజులో పేట్రియట్స్‌ని, పిన్నవారినీ ముగ్గురిని పెద్దవాళ్లే, వురి తీశో విద్యుత్తు ప్రవహింపజేశో చంపి కసితీరక, యితరులను భయభ్రాంతులను జేస్తున్నామంటూ, వారి మాడిన శరీరాలను వారి వారి కన్నా యీయక ముక్కలుగా నరికి నదిలో పారేశారుట. అదే మతం చెప్తున్నదిట. మరోటింకా మంచి చెప్పింది. చలికాలంలో మతవ్యాప్తి చేయటానికి వెళ్తున్నామని నమ్మిస్తూ దండయాత్రలు చేసి స్త్రీలను పసివారినీ బంగారాన్నీ కొల్లగొట్టుకొచ్చి, మతాధిపతులతోనూ, ధనాధిపతులతోనూ పంచుకునేవారట. అదేమంత గొప్పమతం గాదు చూడమని గొప్ప అధినేత బతికున్న యువతికి సమాధి కట్టించాడు. దాంతో యెవతీ కులగోత్రాలు లేనిది అధినేత సుపుత్రుని జోలికి రారుట. పిల్లల్ని చంపి గోడలో పెట్టి గోడ మూసేయమంటుందో మతం. అన్ని మతాలూ ఒకటే బోధ హింస'' అంటూనే బోనులోనే పడిపోయి తన్నుకోసాగాడు దోషి. అతనికి ఎపిలెప్సీ వున్నదని సర్టిఫై చేసిన డాక్టరు రక్షణశాఖకి సలహా యిచ్చాడు. ''ఫస్ట్ ఎయిడ్ చేయగల డాక్టర్ని కోర్టు ఆవరణలో వుంచితే మంచిది. లేకపోతే శిక్ష అమలు చేసే అవకాశం పోవచ్చు'' రక్షక భటులు దోషిని మోసుకెళ్లారు.

6

బయటిజనం పకోడీలు కొని తిన్నవారంతా అసహనంతో వేచి వున్నారు.

''మెర్సీ పిటిషన్ పెట్టుకుంటావా? శిక్షకు తలొగ్గుతావా?'' అని దయతో అడిగారు న్యాయాధీశులు.

యే భావమూ వెల్లడికాని ముఖంతో బోను పట్టుకుని నిలబడివున్నాడు దోషి. ''శిక్షకు భయపడే స్థితి, వురికి వెరిచే స్థితీ దాటిపోయాను యువరానర్. కాపిటల్ పనిష్మెంట్ చిన్నదనే తలుస్తాను. ఇంద్రియాలూ, మనస్సూ లొంగక, నేను పడినయాతన. విధి బలీయం. టైటానిక్ అనే ఓడ ప్రయాణానికి సిద్ధమైనప్పుడే అటువేపు మంచుకొండలు పగిలి కదుల్తున్నాయిట. అపాయం అని వార్నింగిచ్చారట శాస్త్రజ్ఞులు. వెరిచారా? ఆగారా? అలాగే కిషోరీ. ప్రకాశరావూ చెప్తూనే వున్నాడు. పట్టుబడతావ్. పర్ఫెక్ట్ మర్డర్ లేదు' అని'' దిమ్మెక్కిన తలా, యెర్రబడి వుబ్బి కళ్లతోనూ చూచాడు దోషి.

''దోషి అంతా పథకం వేసి కిరాయికి మనుషులను తెచ్చుకుని చేశాడు హత్యలు. పశ్చాత్తాపమూ లేదు. భీతీ లేదు. మరణశిక్ష తగివున్నది. మరణశిక్ష వేయటమైనది. దోషి ఆరోగ్యం తిన్నన కాగానే నేటికి మూడవనాడు, పొద్దున యేడుగంటలకి శిక్ష అమలు చేయవలెను. హాంగింగ్ అంటిల్ డెత్'' అని సంతకం చేసి లేచాడు న్యాయాధీశుడు. మధ్యాన్నం విరామ సమయమైంది. తన గదికి వెళ్లాడు.

కోర్టు పలచబడింది. కోర్టు ఆవరణలోని వారూ పల్చబడ్డారు.